
# నవభూమి

## జిల్లా అనుబంధం

11 మార్చి ,2025 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ❑ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 10:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్





ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంటకు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వే నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని





ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యాలి

### ❑ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి

### ❑ వినతి పత్రం అందజేసిన కొండరెడ్ల సంఘం





**భద్రాచలం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** ఆదివాసీ కొండరెడ్ల సంఘం ఆద్వర్యంలో జిల్లాలో నివశిస్తున్న అర్హులైన కొండరెడ్లకు ఇందిరమ్మ ఇళ్లు బేషరతగా మంజూరు చేయలని, కొండరెడ్లు సాగు భూములకు సాగు నీరు అందించాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాజక్ట్ అధికారికి బి రాహుల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ప్రాజక్ట్ అధికారికి హామీ ఇస్తూ కొండరెడ్లకు తప్పకుండ ఇందిరమ్మ ఇళ్లు మంజురు చేస్తామని, సాగు భూములకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా ఆదివాసీ కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అద్యక్షులు ముర్ల రమేష్ మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రిమిటివ్ ట్రిబుల్ గ్రూప్ గా ఉన్న కొండరెడ్ల సమస్యలు పరిష్కరించటంలో అన్ని ప్రభుత్వాలు పుర్తిగా విఫలం అయ్యాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో కొండరెడ్ల మౌళిక సమస్యలు పరిష్కరించటానికి ప్రణాలిక రూపిందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఆదివాసి కొండరెడ్ల సంఘం దశలవారీ ఉద్యమాలు చూస్తామని అన్నారు. ఈ కార్యక్రంలో యాట్ల మహేష్ రెడ్డి, ఉమ్మలా బాబురెడ్డి, చిప్పల వెంకన్న బాబురెడ్డి, యాట్ల రమేష్ రెడ్డి, బొల్లు సీతమ్మ, చిప్పల యశోద, శ్రీనివాస రెడ్డి, సోమిరెడ్డి, ప్రసాద రెడ్డి, రాములమ్మ, చెల్లమ్మ, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు పరిష్కరించండి

### ❑ కలెక్టర్ జీతేష్ వి పాటిల్

**కొత్తగూడెం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ప్రజావాణిలో అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు**

లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని నాకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ కు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు. పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు, కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ వచ్చి వెళ్లారు ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, బ్యాంక్ సిబ్బంది కలిసి షరాసులైన తమను మాయమాటలు చెప్పి పోడు



భూములకు పట్టాలిపిస్తాం,బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి,బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి, తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి యొక్క వ్యక్తిగత ఖాతాలకు పదలాయింపు చేసుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేశారు.

చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న దేగల తిరుపతి 20 సంవత్సరాల క్రితం మణుగూరు సమితి సింగారం గ్రామంలో మూడు సెంట్ల స్థలంలో రేకుల ఇంటిని కొనుగోలు చేశానని,ఆ ఇంటి పక్కన ఉంటున్న కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు, స్థలంలో ఉన్నటువంటి రేకుల ఇంటిని కూల్చి నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, ఎందుకు అని ప్రశ్నించగా భయభ్రాంతులకు చేస్తున్నారని దయచేసి యొక్క ఆస్తిని నాకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి, తగు చర్యలు అయితే అధికారికి ఎండార్స్ చేశారు.

# జిల్లాలో వైద్యుల నియామకానికి దరఖాస్తులు

### ❑ అదనంగా జీతం చెల్లిస్తూ వైద్యులను నియమిస్తున్న కలెక్టర్



**కొత్తగూడెం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం వైద్య విధాన పరిషత్, జిల్లా పరిధిలోని భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, అశ్వారావుపేట, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజి, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మత్తు, రేడియాలజీ, నేత్ర వైద్య వైద్యుల, ఇతర వైద్య నిపుణులను కాంట్రాక్టు పద్దతి లో నియామకానికి సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈనెల 17 సాయంత్రం ఐదు గంటల వరకు కలెక్టరేట్లో జిల్లా సూపరింటెండెంట్ ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, పాత పాలంచలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. గైనకాలజి, రేడియాలజీ వైద్య నిపుణులకు రూ. 2 లక్షలు, మత్తు, జనరల్ ఫిజిషియన్, పిల్లల వైద్య నిపుణులు రూ. 1.5 లక్షలు, ఇతర వైద్య నిపుణులు రూ. 1 లక్ష చెల్లిస్తారని డి సిహెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు తెలిపారు. కాగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మారుమూల ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. వైద్యులకు అదనంగా జీతం చెల్లించి వారిని నియమిస్తున్నారు. గైనకాలజిస్ట్ లక్ష జీతం ఉండగా 2 లక్షలు చెల్లిస్తున్నారు. కలెక్టర్ ఎప్పటికప్పుడు జిల్లా వైద్యాధికారులను సమన్వయం చేసుకుంటూ వారికి తగిన సూచనలు చేస్తూ మందుల కొరత లేకుండా చేస్తున్నారు. భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో చత్తీస్గడ్,ఒరిస్సా ఆదివాసీలకు వైద్యం అందుతుంది

# రైతు సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్







**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి10:** ఖమ్మం రూరల్ మండలంలోని పలువురు రైతులు తమ సమస్యలను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ దృష్టికి తేవడంతో సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌ను కలిసి తన దృష్టికి వచ్చిన రైతు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. అనంతరం రైతులను నేరుగా జిల్లా కలెక్టర్ కు సమస్యలను వివరించేందుకు పలువురు రైతులకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రైతులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వారికి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, ఇతర నాయకులు ఉన్నారు.

# రైల్వే బోర్డు చైర్మన్‌తో ఎంపీ వద్దిరాజు భేటీ, ఖమ్మం రైల్వే సమస్యలపై వినతి



**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 10 :** ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ కాలువ నీళ్లను పాములేరు వాగుకు వదలాలి

- ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలి
- సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్



**ములకలపల్లి మార్చి 10 నవభూమి:** పాములేరు వాగు లో సీతారామ ప్రాజెక్ట్ కాలువలో పారుతున్న నీళ్లను వెంటనే వదలాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తాసిల్దార్ పుల్లారావు.కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ములకలపల్లి, మాదారం, సత్యం పేట, గొల్లగూడెం, గ్రామాల రైతులు పాములేరు వాగు సాగునీటిపై ఆధారపడి వేసవి పంటలు సాగు చేసుకుంటున్నారని, రైతులకు పాములేరు వాగు పూర్తిగా ఎండిపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వేల మంది రైతుల పంటలు ఎండి తీవ్రగ నష్టపోతున్నారని వాపోయారు. మండలంలో సీతారామ కాలువ ద్వారా నీళ్లు పారుతుండగా మండలంలో పంటలు ఎండిపోవడం శోచనియమని, ప్రభుత్వం దృష్టి సారించి ఎండిపోతున్న పంట పొలాలకు సీతారామ ప్రాజెక్టులో పారుతున్న నీటిని పాములేరు వాగు ద్వారా రైతులకు సాగునీరు అందజేయాలని డిమాండ్ చేశారు. పాములేరు వాగుకు నీటిని వదులటకు మార్గం ఉన్నదని అధికారులు వెంటనే పాములేరు వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, వర్ష శ్రీరాములు రైతులు వనమా సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి, వీరబోజాచారీ, సణీత్ కుమార్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది
- భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి
- ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి
- టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్‌లకు నిర్వహించిన 2 రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 10:** విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు. మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తి బలవన్మరణం: ఫోన్ లోకేషన్ ఆధారంగా ఆచూకీ గుర్తింపు

**జూలురుపాడు, మార్చి 10 (నవభూమి ప్రతినిధి)** కుటుంబ కలహాల కారణంగా మనోవేదనకు గురి అయిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో గల తవిసిగుట్ట తండాలో జరిగింది. వివరాలోకి వెళితే సదరు గ్రామానికి చెందిన భూక్యా నాగేశ్వర రావు (34) సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆచూకీ కనబడడం లేదని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయగా సదరు నాగేశ్వరరావు చింతలతండా గ్రామ శివారున భీముని గుండం గుట్ట పైన ఉన్నట్లు ఫోన్ లోకేషన్ ద్వారా కనుగొన్నారు.లోకేషన్ ఆధారంగా గుట్టపైన పోలీసులు కుటుంబ సభ్యులు పరిశీలించగా అచేతన స్థితిలో పడి వున్నాడు. కుటుంబ కలహాల కారణంగానే తన సోదరుడు మరణించాడని మృతుని తమ్ముడు భూక్య ప్రసాద్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ వల్ల నష్టపోతున్న నిజమైన లబ్ధిదారులు



**టేకులపల్లి మార్చి 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పుడు యాప్ లో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 అని విభజించడం వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రామాణికంగా చేసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు. కావున క్షేత్ర స్థాయిలో పరిశీలించి అభివృద్ధి ఫలాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు చేరేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అలాగే ఎల్ 3 లో ఉన్న కొంత మంది గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారని, వారిని అనర్హులుగా ప్రకటించడం జరిగింది. కానీ వాస్తవానికి ఈ ఎల్ 3 లిస్ట్ లో ఉన్నవారిలో కొందరు ఆర్థిక స్తోమత లేక, దళారుల మోసం వల్ల ఇళ్లు వచ్చి కూడా కట్టుకోలేదు. బిల్లులు కూడా తీసుకోలేదు. కానీ ఇప్పుడు వాళ్ళ పేర్లు ఎల్ 3 లో ఉండటం వల్ల ఈ రోజు వాళ్ళను అనర్హులుగా ప్రకటించడం జరిగింది. ఇలా అయితే నిజమైన లబ్ధిదారులు, పేదలు నష్టపోతున్నారని, కనుక అలాంటివారిని గుర్తించి ఎల్ 1 లో వారి పేర్లు వచ్చే విధంగా పునర్ పరిశీలించి మరొక సారి ఫీల్డ్ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ కోరుతున్నతున్నట్టు చెప్పారు. తమ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ని కలిసి పూర్తి వివరాలు అందజేస్తామని తెలియజేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# ఎంపిజే ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ కిట్ల పంపిణీ




**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి10:** రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు 9వ రోజుకు చేరిన సందర్భంగా, సోమ వారం ఖమ్మం ఎంపిజే జిల్లా ప్రధాన కార్యాలయంలో, పేద ముస్లిం లకు నిత్యావసర సరుకుల కిట్ లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎంపిజే ఫౌండర్ మెంబర్ , ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ హాజరై కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వలె, ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసం లో, పేద ముస్లిం లకు నిత్యవసర సరుకులు అందించడం బాధ్యత గా భావిస్తున్నాము. ఎంపిజే ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షం వహించి, శాంతి, న్యాయం కోసం పాటుపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు ఎం. ఏ. గఫార్, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్యదర్శి ఎం.డి. రజబలి, సభ్యులు గఫార్, హుసేన్ మియా, రఫీక్ పాల్గొన్నారు

# నిక్షిప్త చిట్ ఫండ్ డైరెక్టర్ల అరెస్ట్

**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి10:** కొంతకాలంగా నగరంలోని ప్రవేటు చిట్స్ నిర్వహిస్తు రెండు కోట్లకు పైగా మోసం చేసి చిట్టి బాధితుల నుండి తప్పించుకొని తిరుగుతున్న చిట్ ఫండ్ డైరెక్టర్లు సంగిశెట్టి కరుణాకర్, మూల ఉమామహేశ్వర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సుమారు 42 మంది చిట్టి బాధితులకు ఇవ్వవలసిన 2 కోట్ల 17 లక్షల రూపాయలు ఇవ్వకుండా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకొని తిరుగుతున్నారని, ఇటీవల మరిపెడ బంగ్లా కు చెందిన భూక్య శ్రీనివాస్ అనే బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వీడియోస్ కాలనీలో ఉన్న వీరిద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు

**ఏనుకూరు, నవభూమి, మార్చి 10:** ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగళ నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ పిలుపులో భాగంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా చేసిన అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని చేయాలన్నారు .ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు 1న సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను గుర్తు చేశారు. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటు,గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనల చేయించటం సమంజసం కాదన్నారు.మా జాతి ప్రజలు మరోసారి మోసానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ అదే జరిగితే, మాదిగ లు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో గొడ్ల రామకృష్ణ , మంగళ పూడి రాజ్ కుమార్, పగిడిపల్లి సైదులు, కిన్నెర సురేష్, చిలుకూరి రాజేష్ , ఏర్పుల సురేష్, మారుబత్తుల రాకేష్ , యంగళ ప్రసన్నకుమార్, సురేందర్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు ఏనుకూరు, నవభూమి, మార్చి 10: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగళ నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ పిలుపులో భాగంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర



కమిటీ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా చేసిన అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని చేయాలన్నారు .ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు 1న సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను గుర్తు చేశారు. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటు,గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనల చేయించటం సమంజసం కాదన్నారు.మా జాతి ప్రజలు మరోసారి మోసానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ అదే జరిగితే, మాదిగ లు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు .

ఈ కార్యక్రమంలో గొడ్ల రామకృష్ణ , మంగళ పూడి రాజ్ కుమార్, పగిడిపల్లి సైదులు, కిన్నెర సురేష్, చిలుకూరి రాజేష్ , ఏర్పుల సురేష్, మారుబత్తుల రాకేష్ , యంగళ ప్రసన్నకుమార్, సురేందర్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# దోమల వాగు చెరువుకి సీతారామ నీరు విడుదల

## ■ ఇబ్బందులను తొలగించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపాడు మార్చి 10 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో సుమారు వెయ్యి ఎకరాలు భూమి సాగులో ఉన్న సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి 75 హెచ్ పి కెపాసిటీ గల మోటర్ తో కాలువ ద్వారా దోమల వాగు చెరువుకు నీటిని తరలింపు చేసే కార్యక్రమం చేపట్టారు. 500 ఎకరాలు సాగు చేసే రైతులకు ఈ సాగు నీటి వల్ల రైతులకు ఇబ్బందులు తొలుగుతున్నాయి. ఈ నీరు తొలత టేకులచెరువు వాగులకు చేరి అనంతరం దోమల వాగు చేరుతుంది. అందువల్ల ఎమ్మెల్యే కి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షంవ్యక్తం చేస్తూ ఉన్నారు. దోమల వాగు చెరువులో ఈ నీరు చేరితే రాబోయే కాలంలో గ్రౌండ్లో వాటర్ కూడా పెరిగే అవకాశాలు ఉంటాయని సాగునీరు ఇబ్బందులు రైతులకు తొలుగుతాయని పలువురు భావిస్తున్నారు.



రైతులు పాలిట ఎంతో మక్కువ అభిమానం కలిగినటువంటి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేడు సీతారామ ప్రాజెక్టు నుండి నీటిని దోమల బాబు చెరువుకి విడుదల చేయటం ఎంతో సంతోషదాయకమైన విషయంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా రైతులు నానా ఇబ్బందులు పడ్డారు సాగునీరు లేక కానీ రైతుల సమస్యలు పట్ల అవగాహన కలిగినటువంటి రైతు పక్షపాతిగా ఉన్నటువంటి ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు తన హయాంలో రైతులకు సాగునీరు అందే విధంగా అధికారులతో మాట్లాడి నేడు ఈ నీటిని విడుదల చేయటం జరిగింది. రైతులకు అది చేసిన ఇది చేశామని మాటలు చెప్పిన నాయకులు చేతలలో చూపించలేదని పాయం వెంకటేశ్వర్లు మాత్రమే రైతులకు వారి ఇబ్బందులను పరిష్కరించే దిశగా నేడు సీతారామ ప్రాజెక్టు నీటిని విడుదల చేయడంతో ఈ ప్రాంత రైతులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు

# శ్రీరాములు వారిని దర్శించుకున్న ఏలూరి శ్రీనివాసరావు

**భద్రాచలం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు రామాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది.

సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ భాషా వారి కార్యవర్గం మరికొంతమంది ఉద్యోగస్తులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరూ కూడా ఐక్యమత్యంతో ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని తెలుపుతూ, టిఎన్జీవోస్, టీజీవోస్ మరియు ఆలయ ఉద్యోగస్తులకి ధన్యవాదాలు



తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ తదితర శాఖ ఉద్యోగస్తులు కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలకు టీవీ బహుకరించిన సూర్నబాక సుజాత



**ఇల్లెందు మార్చి 10 నవభూమి ప్రతినిధి:** మండలంలోని ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలకు అదే గ్రామానికి చెందిన సూర్నబాక సుజాత టీవీ ని బహూకరించారు. వారి భర్త ప్రభుత్వ ఉపాధ్యాయులు సూర్నబాక భాస్కర్ జ్ఞాపకార్థం వితరణగా ఎంపీపీస్ ముత్తారపుకట్ట పాఠశాల హెచ్ ఎం కబ్బాకుల రవి, ఉపాధ్యాయులు అరెం రవికుమార్ లకు గ్రామ పెద్దలు కిన్నెర నర్సయ్య, కల్తీ బుచ్చిరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు కిన్నెర నర్సయ్య పాఠశాల పూర్వ విద్యార్థి, పాఠశాల దాత ఊకె కృష్ణ, తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ మధ్య జేబీఎస్ ప్రభుత్వ పాఠశాల ఇల్లందు కాంప్లెక్స్ పరిధిలో జరిగిన బాలమేళా ఎఫ్ ఎల్ ఎన్ పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను, ముత్తారపుకట్ట పాఠశాలను ఉత్తమ పాఠశాలగా కాంప్లెక్స్ స్థాయిలో నిలబెట్టిన ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, ఆరెం రవి కుమార్ లను అభినందించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకాంక్షించారు. పాఠశాలను ఇంకా ఉన్నత స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి ఉపాధ్యాయురాలు పొడుగు అంజమ్మ గమ్, పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు కిన్నెర యశోద, ఇర్పా రోజా, చింత అలివేణి, కిన్నెర స్వప్న, కుంజా రాంబాబు, కల్తీ మహేందర్, బొర్రా రవి, బొర్రా యశోద తదితరులు పాల్గొన్నారు.

## కుల దురంహాకార హత్యపై తీర్పు హర్షణీయం



**కారేపల్లి,నవభూమి,ఫిబ్రవరి 10:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో దోషులకు కోర్టు ఉరి, జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించటం హర్షనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరారవు అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో అమృతను ప్రణయ్ కులాంతక వివాహం చేసుకోవటంతో జీర్ణించుకోలేని అమృత తండ్రి మారుతిరావు అలుడ్కైన ప్రణయ్‌ను హత్య చేయటానికి సుఫారీ గ్యాంగ్‌కు అప్పగించి హత్య చేయించాడన్నారు. ఈ హత్యలో పాలుపంచుకున్న రెండోవ ముద్దాయికి ఉరి శిక్ష, మిగితా వారికి యావజ్జీవ శిక్ష విధించటంతో కులదురాంకారులకు చెప్పపెట్టువంటిదన్నారు. భవిష్యత్తులో కులదురాంకారులు భయపడే విధంగా తీర్పు ఉందని, న్యాయస్థానాలపై విశ్వాసం పెరిగేలా తీర్పు ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు యనమనగండ్ల రవి, గిరిజన సంఘం నాయకులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్, బానోత్ బన్సీలాల్ కెవిపిఎస్ నాయకులు ఎజ్జు రత్నం, తలారి దేవ ప్రకాష్, ఐద్వా మండల కార్యదర్శి  కొండబోయిన ఉమావతి, సురబాక ధనమ్మ తదితరులు ఉన్నారు

## అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె







**అన్నపురెడ్డిపల్లి మార్చి 10 నవభూమి:** మండలం జానకీపురం రంగాపురం గ్రామాలలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగమైన ఇందిరమ్మ ఇండ్లను మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఊటుపల్లి పంచాయతీలో సోమవారం శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ గ్రామపంచాయతీలలో 45 రోజులలోపు ఇంటినిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జానకీపురంలో సత్తెమ్మ తల్లి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం వారి చేతులతో ప్రారంభించారు. మండల కేంద్రంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామపెద్దలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

- మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబురావు
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఎం నాయకులు





**భద్రాచలం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన ఎక్యుమెంట్స్ సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్, తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 20 14 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాప్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాప్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి ,ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య భూ పేందర్, మరియు రవి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణంలో నాణ్యతలు పాటించాలి



**గార్ల, నవభూమి, మార్చి 10:** గార్ల మండలం పోచారం ప్రధాన రహదారి నుండి ముత్తితండా మీదుగా పోచారం వరకు నిర్మాణం చేస్తున్న తారు రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ముత్తితండా వాసులు రహదారి పై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు సహితం కాంట్రాక్టర్ చేసే పనులకు వత్తాసు పలకడం సరైన విధానం కాదన్నారు. ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి తారు రోడ్డు నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీను, రమేష్, మన్సూర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

# ఎకరానికి 20 టన్నులు పుచ్చకాయలు దిగుబడి సాధించిన రైతు లక్ష్మిరెడ్డి

### అభినందించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





**కొత్తగూడెం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డి అనే రైతు తన పొలంలో పుచ్చకాయల పంటను సాగు చేశారు. పొలానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, కోతుల బెడద రాకుండా పొలం చుట్టూ సోలార్ విద్యుత్ వ్యవస్థ ని ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా పుచ్చకాయల దిగుబడికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. దీంతో ఎకరానికి 20 టన్నుల పుచ్చకాయల దిగుబడి సాధించారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఫోన్ చేసి లక్ష్మి రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు లక్ష్మి రెడ్డి ప్రభుత్వపరంగా రైతులందరికీ సోలార్‌ను సబ్సిడీ మీద ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేశారు. రైతులను ప్రోత్సహించే విధంగా తాను అన్ని రకాలుగా చర్యలు చేపడతానని మంత్రి తుమ్మల లక్ష్మి రెడ్డికి హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగంలో లక్ష్మిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి తనకు స్వయంగా ఫోన్ చేసి అభినందించినందుకు రైతు లక్ష్మిరెడ్డి ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బు అయ్యారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహణ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** సోమవారం రోజున ఉదయం 10 గంటలకు హయత్ నగర్ మండల కేంద్రంలో పార%శీ%దస్వామి ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి హయత్ నగర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగింది

# ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, నవభూమి, మార్చి 10:** పేదల సంక్షేమాన్ని కోరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య కోరారు. గార్ల రైతు వేదిక లో సోమవారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కు లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ఆడపిల్లలున్న పేదల తల్లి తండ్రులకు ఒక వరమని, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి సమర్ధవంతంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేసేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న ప్రయత్నాలను పార్టీ లకు అతీతంగా ప్రజలు సంపూర్ణ సహకారాన్ని ఇవ్వాలని కనకయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ మంగమ్మ, మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండా



వెంకట్ రెడ్డి ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్, పార్టీ నాయకులు హాతీరాం, గంగావత్ రాం సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ గురుకుల భవనాలకు నిధులు మంజూరు పట్ల టిజిపిఏ హర్షం

**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 9 :** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల భవనాల మరమ్మత్తులకు 60 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం పట్ల గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ కోట లోకేష్ గొల్లమందల శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ అభివృద్ధిశాఖ జనవరి 23న సంక్షేమ గురుకుల శాశ్వత భవనా లలో చిన్నపాటి మరమ్మత్తు పనుల నిమిత్తం 60కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. దీనిఆధారంగా సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా. అలగు వర్షిణి ఫిబ్రవరి 13న రాష్ట్రం లోని109 శాశ్వత భవనాలు గల గురుకు ల్లో ఉన్న మరమ్మత్తు పనులను గుర్తించి వాటికి 60కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలో శాశ్వత భవనాలుగల ఎర్రుపాలెం గురుకులానికి 24 లక్షలు,బోనకల్లు గురుకులానికి15 లక్షలు,వైరా గురుకులానికి 66 లక్షలు, నేలకొండపల్లి గురుకులానికి 26 లక్షలు విడుదల చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం పట్ల ప్రభుత్వానికి గురుకులా లపై ఉన్నచిత్తశుద్ధి కనిపిస్తోందని తెలిపారు. ప్రధానంగా విద్యార్థుల పరిరక్షణ, ఆరోగ్యంకు ప్రాధాన్యత ఇస్తూ భవనాల్లో మరమత్తు పనులను గుర్తించి వాటిని సకాలంలో పూర్తిచేయాలనుకోవడం గొప్ప విషయమన్నారు. దానవాయిగూడెం బాలికల గురుకులంలో మధ్యలో ఆగిన భావన సముదాయాల నిర్మాణముకై 6కోట్ల 50 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పనులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగేలా సంస్థ కార్యదర్శి నిర్ణయంతీసుకొని పారదర్శకత పాటించ డంపట్ల టిజిపిఏ జిల్లా కమిటీ స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. సంబంధిత గురుకులాల ప్రిన్సిపాల్స్ మైనర్ రిపేర్ వర్క్స్ ను సకాలంలో చేసి పిల్లలకు ఉత్తమ సౌకర్యాలు కలుగ జేయాలని పనుల్లో నాణ్యతను పాటిస్తూ, అవినీతి లేకుండా,పనులను త్వరితగతిన పూర్తి





చేయాలన్నారు. ఇంత పెద్ద మొత్తం లో బడ్జెట్ను రిలీజ్ చేసిన తెలంగాణ ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న సత్తుపల్లి, ముదిగొండ,తిరుమలాయ పాలెం,కూసుమంచి తదితర గురుకులా లకు ఎప్పటికప్పుడు అద్దెను చెల్లించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలోని అన్నపురెడ్డి పల్లి గురుకులానికి 16 లక్షలు,ముల్కల పల్లి గురుకులానికి 56 లక్షలు, పాల్వంచ బాలికల గురుకులానికి 37 లక్షలు, భద్రాచలం గురుకులానికి 63 లక్షలు విడుదలచేయడం పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు. ప్రిన్సిఫాల్స్ మరమ్మత్తుల కోసం,బిల్డింగ్ మెయింటినెన్స్ కోసం, మంజూరు చేసే నిధులను సక్రమంగా ఉపయోగించాలని కోరారు. అద్దె భవనాల్లో పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించ డంలో పేరెంట్స్ కమిటీ భాగస్వామ్యంతో చేయాలన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం పట్ల బాధ్యతతో వ్యవహ రించాలని,నిర్లక్ష్యంతో పిల్లల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం,మధిర మండల అధ్యక్షులు గుడేటి బాబురావు,కనకపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన







**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 10:** సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టు లను రూపొందిం చేందుకు వైజ్ఞానిక ప్రదర్శన లు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్మాశర్మ అన్నారు. శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన శాలలో ఆమె పాల్గొని మాట్లాడారు.


విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ఆమె తిలకించి అభినందించారు. ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే ఆవకాశం వుందనన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి హుండీ ఆదాయం

## 137 రోజులకు రూ.41.23 లక్షలు









**పాల్వంచ టౌన్ మార్చి 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో సోమవారం భక్తులు వేసిన మొక్కులు, కానుకల హుండీలను విప్పి లెక్కించగా 137 రోజులకు మొత్తం రూ.41,23,907 లు, ఇంగ్లాండ్ 40 పౌండ్స్, జాంబియా-1 నో టు, భూటాన్ -1నోటు, అమెరికా- 173 డాలర్లు వచ్చాయని, అదేవిధంగా హుండీలలోని మిశ్రమ బంగారము, వెండిని మూట కట్టి తిరిగి వేయడం జరిగిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. బేల్ సింగ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో కరూర్, వైశ్యా బ్యాంక్ మేనేజర్ సిబ్బంది రూరల్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది, వివిధ సేవా సంస్థల వారు మొత్తం 150 మంది దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

# 4 రోజుల ట్రాఫిక్ శిక్షణా తరగతులు





**కొత్తగూడెం మార్చి 10 నవభూమి ప్రతినిధి :** సోమవారం నుండి నాలుగు రోజుల పాటు జరిగే 49 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జె. వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం.(సెక్యూరిటీ) హాజరై సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదన్నారు. ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్, పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్%డ% పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం వి. వెంకటరమణ, రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అధికారి గారు మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, డ్రైవర్ హ్యాండ్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన విద్యార్థుల కు వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ.. అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు. కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశా లలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్ పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూవారికి గల ఆసక్తి పాఠ శాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు. విద్యార్థుల సం ఖ్య, పాఠశాలలో రోజు వారి అమలు చేస్తున్న మె నూ ప్రకారం, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వ హణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. మొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపల గడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బూర్గంపాడు డిప్యూటీ తాసిల్దార్ నరేష్, బూర్గంపాడు ఎంఈఓ, పాఠశాలల సిబ్బంది మరియు విద్యార్థులు, మందిత అధికారులు పాల్గొన్నారు

# ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన లేళ్ల





**జూలురుపాడు,మార్చి 10 (నవభూమి ప్రతినిధి)-** క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని తద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందని భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను స్థానిక పోలీసు అధికారులు సి ఐ ఇంద్ర సేనా రెడ్డి,ఎస్సై రవి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ శారీరక శ్రమ లేక అనారోగ్యం పాలౌతున్న యువత కు క్రీడలు మంచి అవకాశమని క్రీడల ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం చేకూరుతుందని హితవు పలికారు.వివాదాలకు దూరంగా స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.నిర్వాహకులను అభినందించారు. క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు.అనంతరం లేళ్ల బ్యాటింగ్ చేసి క్రీడా కారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలోతు మంగిలాల్,మాజీ ఎం పి టి సి దుద్దుకూరు మధు,రామకృష్ణ,రాంబాబు తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



**ఎర్రుపాలెం,నవభూమి మార్చి 9 :** మండల పరిధిలోని రాజుపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నారాయణపురం గ్రామానికి చెందిన కోగంటి సత్యనారాయణ కుమార్తె రజిత క్రీడాదుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు తల్లపరెడ్డి గోపిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన ట్రస్ట్ చైర్మన్‌గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొప్పుల నర్సింహారెడ్డి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన ట్రస్ట్ చైర్మన్ గా జిహెచ్ఎంసి బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ కమిటీ సభ్యులుఅంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సహాయ సహకారాలు అందిస్తానని తెలుపడం జరిగింది

# 40 సంవత్సరాల క్రితమే ప్రజాదరణను పొందిన సీనియర్ జర్నలిస్టు సూర్యనారాయణకు ఘన సన్మానం

- ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైనదని
- రాజ్ ప్రింటర్స్ అధినేత వినోద్ కుమార్




**ఇల్లెందు టౌన్ మార్చి 10 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందులో 1984లో పత్రికా రంగంలో అడుగుపెట్టి వివిధ దినపత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ యస్.వి. సూర్యనారాయణను సోమవారం స్థానిక రాజ్ ప్రింటర్స్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్ ప్రింటర్స్ అధినేత సిహెచ్. వినోద్ కుమార్ సూర్యనారాయణను శాలువాతో సన్మానించి సన్మాన పత్రమును అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైనదని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వుంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న జర్నలిస్టులు అభినందనీయులని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజుల్లో 40 సంవత్సరాల క్రితమే ఇల్లెందులో సూర్యనారాయణ జర్నలిస్టుగా పనిచేసి అంకితభావంతో విధులను నిర్వర్తించి ప్రజల ఆదరణ పొందారని ఆయన ప్రశంసించారు. ఇల్లెందులోనూ, ఖమ్మంలోనూ ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రప్రభ దినపత్రికలకు రిపోర్టర్‌గా, విజయవాడలో ఇండియన్ ఎక్స్ ప్రెస్ కు కరస్పాండెంట్‌గా, సబ్ ఎడిటర్‌గా పనిచేసారని అన్నారు. ఇల్లెందులో ఉదయం దినపత్రికకు రిపోర్టర్‌గా, కర్నూలులో ది గార్డియన్‌కు రిపోర్టర్‌గా పనిచేసారని ఆయన గుర్తుచేసారు. ఇల్లెందులో జర్నలిజం 40 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అప్పట్లో పనిచేసిన జర్నలిస్టును సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. నలభై సంవత్సరాల క్రితం ఇల్లెందులో కేవలం ఐదుగురు జర్నలిస్టులే వుండేవారని, వారిలో సూర్యనారాయణ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. పత్రికా రంగానికి, ముద్రణా రంగానికి అవినాభావ సంబంధం వుందని, కాలానుగుణంగా ప్రింటింగ్ టెక్నాలజీ అభివృద్ధిని సాధించటంతో పత్రికారంగం కూడా విశేషమైన అభివృద్ధిని సాధించిందని హర్షం వ్యక్తం చేసారు. ఎలక్ట్రానిక్ మీడియా ఎంత అభివృద్ధిని సాధించినప్పటికీ ప్రింట్ మీడియాలో వార్తా పత్రికలకు ప్రజలలో ఎల్లప్పుడూ ఆదరణ వుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రస్తుతం వున్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నోటిమాటలకంటే రాతప్రతులకు ఎక్కువ విలువ ఉంటుందని, రాతప్రతులను ముద్రించడం ద్వారా వాటికి అత్యంత ప్రాధాన్యత వస్తుందని స్పష్టం చేసారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న మీడియా రంగం రానున్న కాలంలో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగివుండాలని ఆయన ఆకాంక్షించారు. పత్రికా రంగంలో ఎంతో కష్టపడి పనిచేసిన జర్నలిస్టుగా తనను గుర్తించి సన్మానించినందుకు రాజ్ ప్రింటర్స్ అధినేతకు సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాజ్ ప్రింటర్స్ సిబ్బంది స్వీట్స్ పంచిపెట్టారు. సన్మాన గ్రహీత సూర్యనారాయణకు పెన్నులు (కలములు) బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ప్రింటర్స్ సిబ్బంది బొల్లం వీరన్న, ఇందల్ కుమార్, రాకేష్ కుమార్, గాజుల సునీల్ కుమార్, గాలి మధుబాబు పాల్గొన్నారు



# పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యం: మంత్రులు

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- విద్యుత్ సరఫరాకు డోకా లేదు
- అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




**కొత్తగూడెం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువ ఔతున్నాయని ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు సోదాహరణంగా వివరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్, సియండి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు, వ్యవసాయ శాఖాధికారులు, విద్యుత్ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఐడిఓసి నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయన సూచించారు. యాసంగి పంటకు సాగు నీరు చివరికంటూ అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతారాలు లేవని ఆయన ప్రకటించారు.కాలువల నీటి సరఫరా అంశంలో ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖాధికారుల సహా కారాన్ని తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమన్నారు.బోర్లు ఎండి పోవడమో,మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయన్నారు. ఇటువంటి విషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నిఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామన్నారు. అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్ కు 1.5 టి.యం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.

## 10వ తరగతి విద్యార్థులకు యోగా కార్యక్రమం







**జూలురుపాడు, మార్చి 10 (నవభూమి ప్రతినిధి)** యోగా,ప్రాణాయామం వంటి ధ్యాన కార్య క్రమాల ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతతను అలవడుతుందని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మి నరసయ్య ఉద్బోధించారు.సోమవారం పదవ తరగతి పరీక్షలకు సిద్ధ పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు యోగ క్లాసు నిర్వహించారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు చాలా ఒత్తిడికి గురవుతున్నారని భావించి ప్రభుత్వ ఆయుష్ విభాగం లో రోగులకు ప్రతి రోజు ధ్యాన తరగతులు నిర్వహిస్తున్న మండల యోగ ఇన్ స్ట్రక్టర్ ప్రమీల ద్వారా కార్య క్రమం నిర్వహించినట్లు తెలిపారు. దానిలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి బయట పడినట్లు తెలిపినట్లు చెప్పారు. యోగా ద్వారా జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు.విద్యార్థులకే కాక ప్రతి ఒక్కరికి యోగా ఎంతో ఉపయోగమని తెలిపారు.ఇటువంటి కార్య క్రమాలు తరచుగా నిర్వహించే అవకాశాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో విద్యార్థులకు ఉప యుక్తమైన కార్య క్రమం నిర్వహించిన యోగా శిక్షకురాలు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఆంగ్లంపై పట్టు సాధించాలి



**ఎర్రుపాలెం, నవభూమి,మార్చి 9 :** ప్రతి విద్యార్థి ఆంగ్లభాషపై పట్టు సాధించి ఉన్నత స్థానాలు సాధించాలని ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ ఎం రామ్ ప్రదీప్ అన్నారు. మండల పరిధిలోని మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఇంగ్లీష్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకునేందుకు పలు సూచనలు చేశారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సులభంగా పొందాలంటే ప్రతి విద్యార్థి చిన్న తనం నుండే మాతృ భాషతో పాటుగా,ఆంగ్ల భాషపై కూడా పట్టు సాధించాలని రాం ప్రదీప్అన్నారు.ఇంగ్లీష్ నేర్చుకునేక్రమంలోతప్పులు రావడం సహజమని,వాటి గురించి భయపడ వద్దని,అదే విధంగా ఇంగ్లీష్ దినపత్రికలు చదవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్యాంబాబు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 10:** మండలంలోని బారుగూడెం పంచాయతీ పరిధిలో గల శ్రీ సిటీలో నివాసముంటున్న పిట్టల సుధాకర్–నిర్మల దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మనీష్ హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో తన స్నేహితుడు వివాహానికి మనీష్ శనివారం వెళ్లాడు. పెళ్లి వేడుక వద్ద నుంచి తన స్నేహితులతో కలిసి కారులో వెళుతుండగా ఆళ్లగడ్డ వద్ద కారు ప్రమాదానికి గురై మనీష్ (31) అక్కడికక్కడే ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి సంవత్సరం క్రితమే వివాహం జరిగింది. మృతుని తండ్రి సుధాకర్ ఆర్టీసీలో ఎస్ డబ్ల్యూఎఫ్ యూనియన్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. మృతదేహం మంగళవారం ఖమ్మంకు చేరుకుంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మనీష్ మరణ వార్త విని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు

# సీసీ కెమెరాల పర్యవేక్షణలో అయ్యప్ప కాలనీ

- సీసీ కెమెరాల దాత మల్లీశ్వర్ రెడ్డి
- ముఖ్యఅతిథిగా హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్
- హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- కార్యక్రమ నిర్వహణ అధ్యక్షులు కాలనీ అధ్యక్షులు సూధం కేశవులు





**హయత్ నగర్–నవభూమి:** డివిజన్ అయ్యప్ప కాలనీలో సీసీ కెమెరాలు వీధి దీపాలు ఏర్పాటు చేయడమైనది ఈ ప్రారంభోత్సవానికి హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అయ్యప్ప కాలనీ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఉంటాయి జిహెచ్ఎంసి నుండి వీధి లైట్లు రాలేదు కేశవులు ఇంటి ముందు నుండి సిసి రోడ్ల నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాను మంచినీటి సమస్యను కూడా పరిష్కారం చేస్తాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన కాలనీలో చెడు పనులు చేయడానికి అవకాశాలు ఉండవు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది ధైర్యంతో దీమా తో కాలనీవాసులు ఉంటారు అని తెలియజేశారు ఒక సీసీ కెమెరా వందమంది తో సమానం అని కొనియాడారు కాలనీ అధ్యక్షులు సూధం కేశవులు మాట్లాడితూ మా కాలనీలో ఉండే సమస్యలను కార్పొరేటర్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు ఈ కాలనీ వాసులకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో వరుణ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేష్, హిమబిందు మేడం జనరల్ సెక్రెటరీ చిన్న మౌని శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కుమార్, వైస్ ప్రెసిడెంట్ కేవీయన్ రెడ్డి కోశాధికారి భీమయ్య కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కేర్ హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్ మార్చి 10 (ననభూమి ప్రతినిధి)–** కేర్ హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలులి బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. మహిళల బలాన్ని, సాధనలను గౌరవిస్తూ ఆసక్తికరమైన ప్రదర్శనలు, చర్చా కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా సరోజినీ నాయుడు, సానియా మీర్జా, సుష్మితా సేన్, పీవీ సింధు వంటి ప్రముఖ మహిళలకు అంకితమైన ప్రదర్శనలను ఆవిష్కరించారు. అదేవిధంగా, తెలంగాణ గ్రామీణ మహిళల గౌరవార్థం 10 అడుగుల తెలంగాణా గ్రామీణ మహిళ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సినీ దర్శకురాలు బి.వి. నందినీ రెడ్డి, పద్మశ్రీ డా. మంజుల ఆనగాని (క్లినికల్ డైరెక్టర్ – కేర్ వత్సల్య), ఐపీఎస్ అధికారి ఎస్. రష్మి పెరుమాళ్ (డీసీపీ, నార్త్ జోన్), సినీ నటి దివి వాద్య, సీనియర్ జర్నలిస్ట్ స్వప్న, ప్రముఖ ఆంకాలజిస్ట్ డా. ప్రగ్యా చిగురుపాటి పాల్గొన్నారు. వీరితో పాటు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, వైద్య బృందం, సిబ్బంది ఈ వేడుకలో భాగమయ్యారు. ముఖ్య అతిథి నందినీ రెడ్డి మాట్లాడుతూ, "మహిళల విజయాలను గౌరవించడంతో పాటు, సమాన అవకాశాలు కల్పించే వాతావరణాన్ని రూపొందించడం ముఖ్యం. ఈ తరహా కార్యక్రమాలు మార్పుకు దారి చూపుతాయి' అని తెలిపారు.ఈ సందర్భంగా పద్మశ్రీ డా. మంజుల ఆనగాని మాట్లాడుతూ 'ఆరోగ్యరంగంలో మహిళలు సంరక్షకులుగానే కాకుండా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా ఎదుగుతున్నారు. కేర్ హాస్పిటల్స్‌లో, మహిళల సాధనలను గుర్తించి, వారికి అవసరమైన అవకాశాలు అందించే బాధ్యతను మేము నెరవేరుస్తున్నాం' అని అన్నారు.కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, మాట్లాడుతూ, "భారత మహిళలు గతం, వర్తమానం, భవిష్యత్తులో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నివాళి వారి బలానికి గుర్తుగా నిలుస్తుంది. అని అన్నారుఈ వేడుకకు పలువురు ప్రముఖులు, ఇతర నాయకులు హాజరై, మహిళల సాధనలను ప్రశంసించారు. లింగ సమానత్వం కోసం మరింత కృషి చేయాల్సిన అవసరాన్ని అందరూ గుర్తుచేశారు.

# బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా మద్ది ప్రతాపరెడ్డి





**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి–** బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా మద్ది ప్రతాపరెడ్డి ప్రమాణ స్వీకారం చేసారు.బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజిఐఐసి ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ హాజరైయ్యారు. అలాగే వీరితో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా మద్ది ప్రతాపరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అలాగే కమిటీ సభ్యులు డైరెక్టర్స్ గా యాదగిరి గౌడ్, వీరస్వామి, పోతురాజు ఆశ,గడ్డం జంగారెడ్డి, ఎం. శ్రీనివాస్ గౌడ్,భజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు,పూజారి కృష్ణ, ఎం. వీర మల్లేష్,జి. కోటేశ్వర్ గౌడ్, బి. భాస్కర్ గౌడ్,యు.అశోక్ గౌడ్ ప్రధాన అర్చకులుగా ఎం. శివలింగాలు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు. భక్తుల విశ్వాసానికి అర్హమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.